క్లుప్తంగా

అరవింద్ కంటి ఆసుపత్రి సందర్శన

తిరుపతి తుడా: నగరంలోని అరవింద్ కంటి ఆస్పత్రిని ఆరోగ్యశ్రీ సీఈఓ జి.లక్ష్మీశ సోమవారం సందర్శించారు. ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు నాణ్యమైన భోజనం, సరైన వసతులు కల్పించాలని యాజమాన్యానికి ఆదేశించారు. ఆరోగ్య మిత్రాలు ఆరోగ్యశ్రీ హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయ కర్త రాజశేఖర్‌రెడ్డి, జిల్లా మేనేజర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అరవింద్ ఆసుపత్రి జనరల్ మేనేజర్ కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు రాజకీయ సమాధి తప్పదు



మాట్లాడుతున్న బొమ్మగుంట రవి

తిరుపతి కల్చరల్: వెన్నుపోటు రాజకీయాలు, కుట్ర కుతంత్రాలకు చిరునామాగా నిలిచిన చరిత్ర నారా చంద్రబాబునాయుడిదని, అధికారం కోసం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ విధ్వంసాలకు ప్రేరేపించడం దుర్మార్గమని వైఎస్ఆర్ సీపీ నాయకుడు బొమ్మగుంట రవి విమర్శించారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. 14 ఏళ్లు సీఎంగా పని చేసిన ఆయన బహిరంగ సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని చంపేస్తే తప్పేంటి అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు రానున్న ఎన్నికల్లో రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు. పిచ్చి ప్రేలాపనలతో పార్టీ క్యాడర్‌ను రెచ్చగొడుతూ తద్వారా రాజకీయ లబ్ధి పొందాలనే చూస్తే ప్రజలు సహించరన్నారు. ప్రజలు వైఎస్ఆర్ సీపీ అభ్యర్థులకు అండగా నిలవాలని కోరారు. నాయకులు దాము, తిమ్మారెడ్డి, కుమారి, గురవయ్య పాల్గొన్నారు.

ఎమరాల్డ్స్‌లో ఘనంగా టెక్నో-24



బహుమతులు అందజేస్తున్న కళాశాల సంచాలకులు

తిరుపతి సిటీ: ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ చదువుతున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులకు టెక్నో–2024 పేరుతో సోమవారం సరికొత్త కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కళాశాల సంచాలకులు గిరిధర్, విశ్వనాథ్ చేసి మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపాధే లక్ష్యంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. టెక్నో-24లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఉపసంచాలకులు ఎన్.మునిరత్నం, ప్రిన్సిపల్ జాఫర్ వల్లీ, నరసింహ, శ్రీనివాసులు, చేతన్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, ఈశ్వర్, రమేష్, నాగవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయమూర్తికి వీడ్కోలు సన్మానం

తిరుపతి లీగల్: తిరుపతి ఐదో అదనపు జిల్లా జడ్జిగా (ఫ్యామిలీ కోర్టు) విధులు నిర్వహించి మంగళవారం ఉద్యోగ విరమణ చేయనున్న జడ్జి అన్వర్‌బాషాను కోర్టు సిబ్బంది సోమవారం సాయంత్రం కోర్టు హాల్లో సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జి అన్వర్‌బాషా మాట్లాడుతూ వృత్తిలో తనకు ఇన్నాళ్లు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. జడ్జి అన్వర్‌బాషా దంపతులను కోర్టు సిబ్బంది శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కోర్టు సూపరింటెండెంట్ నరసింహారెడ్డి, ఉద్యోగ సంఘ నాయకుడు సుబ్రమణ్యం ఆచారి, సూపరింటెండెంట్‌లు శివరామిరెడ్డి, సుబ్బారెడ్డి, ప్రోటోకాల్ అధికారి ధనుంజయనాయుడు, జడ్జి అన్వర్‌బాషా కుటుంబ సభ్యులు, కోర్టు సిబ్బంది, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

జగనన్నతోనే దూదేకుల సంక్షేమం



తిరుపతి కల్చరల్: రాష్ట్ర వ్యాప్తంగా 158 నియోజకవర్గాల్లోనున్న 25 లక్షల మంది దూదేకులంతా ఐక్యతతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకి ఓటు వేసి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని నూర్‌బాషా, దూదేకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సయ్యద్ బాజీ స్పష్టం చేశారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. దూదేకుల సంక్షేమానికి కృషి చేస్తానని మాట ఇచ్చి నెరవేర్చిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గతంలో తమను వంచించిన టీడీపీ, దాని తోక పార్టీ జనసేనలు ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామని బాహాటంగా ప్రకటించిన బీజేపీతో జతకట్టాయని దుయ్యబట్టారు. నసీరుద్దీన్, కరీంబాషా, సిలార్‌బాషా, అమీర్‌బాషా పాల్గొన్నారు.

వరప్రసాద్‌ను అనర్హుడిగా ప్రకటించాలి

తిరుపతి కల్చరల్: తిరుపతి పార్లమెంట్ నియోజవర్గం నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఐఏఎస్ అధికారి వరప్రసాద్‌ను అనర్హుడిగా ప్రకటించాలని ఎస్సీ, ఎస్టీ పొలిటికల్ జేఏసీ నేత మించల ప్రదీప్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ఒక మాజీ ఐఏఎస్ అధికారి అయి ఉండి నకిలీ కుల ధ్రువపత్రాన్ని సమర్పించి ప్రజాప్రతినిధిగా కొనసాగడం సిగ్గుచేటన్నారు. వరప్రసాద్‌రావు అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని కరపత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలిపారు. దళిత సంఘ నేతలు డాక్టర్ మురళీకృష్ణ, దుగ్గాని జయరాం, సుధాకర్, రాజశేఖర్, ప్రభు, సుకుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధే మా అజెండా

- విశ్వసనీయతకే ప్రజల మద్దతు
- కూటమిలా జెండాలు, పొత్తులు జగనన్నకు లేవు
- దేశంలోనే ఆదర్శ నగరంగా తిరుపతిని తీర్చిదిద్దుతా..
- మీ ఇంటి బిడ్డగా మీ సంక్షేమం కోసం పనిచేస్తా..
- కులాలను చూసి కాకుండా అభివృద్ధిని చూసి ఓట్లు వేయండి
- 13, 14వ డివిజన్లలో భూమన అభినయ్ ఎన్నికల ప్రచారం

తిరుపతి మంగళం: ఐదేళ్లల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధే అజెండాగా ప్రజల్లోకి తాము ధైర్యంగా వెళుతున్నామని వైఎస్ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ తెలిపారు. మాట తప్పని.. మడమ తిప్పని నాయకుడు జగనన్న అని అన్నారు. ఎన్నికల హామీలు అంటే వేలం పాట కాదని, కూటమి ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. జగనన్న వంటి విశ్వసనీయత ఉన్న నాయకుడికే ప్రజా మద్దతు ఉంటుందన్నారు. తిరుపతి 13, 14వ డివిజన్లలో సోమవారం డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ కోటూరు ఆంజనేయులు ఆధ్వర్యంలో భూమన అభినయ్ వేలాది మందితో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డులలో అడుగడుగునా అభినయ్‌కి హారతులతో నీరాజనం పలికారు. గజమాలలతో ఘనంగా సత్కరించి అపూర్వ స్వాగతం పలికారు. యువతతో పాటు స్థానిక ప్రజలు సైతం అభినయ్‌తో సెల్ఫీలు దిగడానికి ఎగబడ్డారు. జై అభినయ్ జైజై అభినయ్ నినాదాలతో హోరెత్తింది. మన ఊరి బిడ్డ..మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలని స్థానిక ప్రజలను అభ్యర్థించారు. అనంతరం ఎన్నికల కరపత్రాలను స్థానిక ప్రజలకు పంచారు. ఈ సందర్భంగా భూమన అభినయ్ మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలోనే ఎవ్వరికీ సాధ్యంకాని విధంగా సంక్షేమ పథకాలను అందించిన గొప్ప నాయకుడు జగనన్న అని కొనియాడారు. జగనన్నను పేదలంతా గుండెల్లో పెట్టుకున్నారని, రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా ఆయనకు మద్దతుగా ఉండి కూటమిని కూలదోస్తారన్నారు. తిరుపతిలో గత పాలకులు ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా గత రెండేళ్లల్లోనే దేశానికే ఆదర్శ నగరంగా తిరుపతిని అభివృద్ధి చేశానని సగర్వంగా చెప్పారు. 22 మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణంతో వాహనదారులకు స్వర్గధామంగా మారిందన్నారు. తిరుపతిలోనే పుట్టి పెరిగిన మీ బిడ్డగా ప్రతి సందు తెలుసునని, ప్రతి సమస్య తెలిసిన వాడిగా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానన్నారు. అలాగే యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు పోకుండా తిరుపతిలోనే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఐటీ కంపెనీలను తీసుకొస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కులాలను చూసి కాకుండా తిరుపతిలో చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో తిరుపతి ప్రజలంతా తనకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్‌కే బాబు, రుయా వర్కింగ్ కమిటీ చైర్మన్ బండ్ల చంద్రశేఖర్‌రాయల్, రాపూరి ప్రసాద్, కోటూరు శశి, అనీల్‌రెడ్డి, అమ్ములమ్మ, శెట్టిపల్లి లక్ష్మయ్య, సూర్యనారాయణ, కాటయ్య, రాణెమ్మ, మునీశ్వరమ్మ, నాగరాజు, పద్మ, ప్రమీల, భూపతి, గోవర్ధన్, మిథున్, మించల చందు, హేమంత్ పాల్గొన్నారు.



భూమన అభినయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న భారీ జనసందోహంలో ఓ భాగం



మహిళలకు అభివాదం చేస్తున్న తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్

అభినయ్‌ని ఆశీర్వదించండి



33వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భూమన అభినయ్ సతీమణి భూమన మోనీష



33వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భూమన అభినయ్ అత్త నీరజ

- మరింత అభివృద్ధి చేసి చూపుతాడు
- భర్త గెలుపు కోసం భూమన మోనీష విస్తృత ప్రచారం

తిరుపతి మంగళం: తిరుపతి నగర ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తన భర్త భూమన అభినయ్ నిత్యం ప్రజల కోసమే పని చేసే నాయకుడని ఆయన సతీమణి భూమన మోనీష అన్నారు. తిరుపతి 33వ డివిజన్‌లో కార్పొరేటర్ దూది కుమారి, అధ్యక్షుడు మద్దాలి శేఖర్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ గెలుపు కోసం సోమవారం ఆయన సతీమణి భూమన మోనీష, అత్త నీరజ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ వార్డులో వారు ఏ ఇంటికి వెళ్లినా హారతులు పట్టి అపూర్వ స్వాగతం పలికారు. నిత్యం ప్రజాసేవకే అంకితమై, తిరుపతి అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న తన భర్తను మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని భూమన మోనీష ఓటర్లను అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో అభినయ్‌ని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపుతాడన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణచైతన్యయాదవ్, దూది శివకుమార్, పద్మజ, లవ్‌లీ వెంకటేష్, వియ లక్ష్మిరాయల్, రాధ, ఉష, కల్పనా, రమణారెడ్డి పాల్గొన్నారు.

అడ్డదారుల్లో గెలవడానికి ఆరణి కుట్రలు

తిరుపతి కల్చరల్: ప్రశాంతంగా ఉన్న ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి నగరంలో అల్లర్లు సృష్టించి అక్రమంగా అడ్డదారుల్లో గెలిచేందుకు కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కుట్రలు చేస్తున్నారని వైఎస్ఆర్ సీపీ నేత, బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజీ విమర్శించారు. సోమవారం ప్రెస్‌క్లబ్ ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కూటమి నేతల కుట్రలపై ధ్వజమెత్తారు. నలభయ్యేళ్లుగా తిరుపతి ప్రజలకు బాగా తెలిసిన భూమన కరుణాకరరెడ్డి అని, టీటీడీ చైర్మన్‌గా అనేక సంస్కరణలతో సేవలు అందించారని తెలిపారు. ప్రధానంగా కరోనా సమయంలో తిరుపతి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు భూమన కరుణాకరరెడ్డి, భూమన అభినయ్‌రెడ్డి ఎంతో ధైర్యంతో ముందుకు వచ్చి సేవలు అందించారన్నారు. రాజకీయ లబ్ధి కోసం చిత్తూరు నుంచి తిరుపతికి వస్తూ ఆరణి శ్రీనివాసులు మరో 25 మందిని వెంట తెచ్చుకుని ఎన్నికల్లో పోటీకి దించడం దుర్మార్గమన్నారు. అడుగడుగునా భూమన కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ దిక్కుమాలిన విమర్శలకు దిగడం వారి చేతకానితనానికి నిదర్శనమన్నారు. తిరుపతి అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న భూమన అభినయ్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి విజయాన్ని అందించాలని కోరారు. వైఎస్ఆర్ సీపీ నేతలు నారాయణరెడ్డి, డాక్టర్ రమణ, కొత్తపల్లి విజయకుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బలిజ జేఏసీ నేత నీలం బాలాజీ

చంద్రగిరి గడ్డ... అభివృద్ధికి అడ్డా



పేరూరు ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: ఐదేళ్లలో చంద్రగిరి నియోజకవర్గం రూపురేఖలు మారాయి.. సుమారు రూ.900 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం.. ప్రతి ప్రాంతంలో కొత్తగా మౌలిక సదుపాయాలు సమకూరాయి.. దశాబ్దాల నాటి సమస్యలు పరిష్కారానికి నోచుకున్నాయని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని పేరూరు, వెంకటపతి నగర్ పంచాయతీలలో మన ఊరికి-మన మోహిత్ కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. రెండు పంచాయతీలలో యువత బైక్ ర్యాలీతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఇంటా నవరత్నాల పథకాల వెలుగులు విరాజిల్లాయన్నారు. సీఎం జగనన్న విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. పేదింటి పిల్లలు చదువుకునే ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య, ఆహారం అత్యుత్తమంగా ఉండేలా చర్యలు చేపట్టారన్నారు.

అభివృద్ధి పరుగులు

సంక్షేమ ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దక్షత.. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పట్టుదలతో చంద్రగిరి అభివృద్ధికి అడ్డాగా మారిందని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. శ్రీకృష్ణదేవరాయల కాలం తరువాత కళావిహీనంగా మారిన చంద్రగిరిని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆదర్శంగా తీర్చిదిద్దారని తెలిపారు. పేరూరు పంచాయతీలో రూ.25.03 కోట్లతో 146 అభివృద్ధి పనులు చేపట్టామని తెలియజేశారు. వెంకటపతి నగర్‌లో రూ.8.94 కోట్లతో 69 అభివృద్ధి పనులు చేపట్టామ ని వెల్లడించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రతినిధిగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ దామినేటి కేశవులు, ఎంపీటీసీ మూలం చంద్రమోహన్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చెంచుమోహన్‌యాదవ్ పాల్గొన్నారు.

ఇంటి వద్దకే పింఛన్లు

తిరుపతి తుడా: నగరంలో మే 1వ తారీఖున పింఛన్లను పంపిణీ చేసేవిషయంలో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని మార్పులు తీసుకొచ్చిందని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ సోమవారం మీడియాకు తెలిపారు. వృద్ధాప్యం వలన మంచానికే పరిమితమైనవారు, దివ్యాంగులు, డయాలసిస్, తలసేమియా పింఛనుదారులకు ఇంటి వద్దనే అందించేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఈ తరహా పింఛన్‌దారులు మొత్తం 5,215 మంది ఉన్నారన్నారు. వీరికి సచివాలయ సిబ్బంది ద్వారా మే 1వ తేదీన ఇంటి వద్దకే పింఛను అందించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. మిగిలిన 14,242 మందికి ఆధార్ నెంబర్‌కు అనుసంధానమైన ఖాతాకు జమ చేసేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఒకవేళ పింఛనుదారు బ్యాంకు ఖాతాకు నగదు జమకాని ఎడల సంబంధిత సచివాలయ సిబ్బంది 2, 3 తేదీలలో ఇంటి వద్దకే వచ్చి నగదు పంపిణీ చేస్తారని కమిషనర్ తెలిపారు.

శ్రీవారి లడ్డును కించపరచడం నేరం



మాట్లాడుతున్న రుద్రరాజు శ్రీదేవి

తిరుపతి కల్చరల్: పవిత్రమైన తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని కించపరుస్తూ గంజాయితో పోల్చిన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని తిరుపతి నగర పాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యురాలు రుద్రరాజు శ్రీదేవి డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడారు. తిరుపతి నగరంలో గంజాయి సమూల నిర్మూలనకు రెండేళ్ల ముందు ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఎన్నికల వేళ అధికార పార్టీపై అభాండాలు వేసేందుకు నిరాధార ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. జనసేన పార్టీలో అత్యధికులు గంజాయి సేవించే బ్యాచ్ ఉన్నారని ఆరోపించారు. తిరుపతిలోని ప్రజలు వారి పిల్లలను జనసేన వైపు వెళ్లకుండా చూసుకోవాలని, లేకపోతే గంజాయి మూకలతో కలిసిపోయి అల్లర్లు సృష్టించే స్థాయికి దిగజారి పోతారన్నారు. క్రమశిక్షణ గల నాయకుడిగా తమ పార్టీ కార్యకర్తలకు సరైన దిశానిర్దేశం చేసే వ్యక్తి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అని ఆయనపై ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. కార్పొరేటర్ కుమారి, కవిత, రాధా, శైలు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న నార్ని వెంకటసుబ్బయ్య

తిరుపతి కల్చరల్: తనను తాను భగవంతుడిగా ప్రటించుకుని దౌర్జన్యంగా రైతు ల భూములు లాక్కొని పీఠాన్ని ఏర్పా టు చేసుకున్న కల్కి భగవాన్ వేసిన పిటిషన్ కొట్టి వేస్తూ కోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించని అధికారులపై చర్యలు తీసుకోవాలని హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నార్ని వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. రైతు చంద్రశేఖర్‌తో పాటు మరో ఇద్దరికి సంబంధించిన 3.74 ఎకరాల భూమిని తిరిగి అప్పగించాలని, పంట నష్టానికి పరిహారంగా రూ.64 లక్షలు కల్కి భగవాన్ ఆశ్రమ నిర్వాహకులు చెల్లించాలని డిమాండ్ చేశా రు. జిల్లా కలెక్టర్‌కు స్పందనలో వినతి పత్రం ఇవ్వగా ఆ భూమి ఇంకా కల్కి వారి ఆధీనంలోనే ఉందని సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. తిరిగి అప్పగించ డానికి అధికారులు ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా పేద రైతులకు భూమిని తిరిగి ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హేతువాద సంఘం సభ్యుడు డాక్టర్ ఏఆర్.రెడ్డి, భూ బాధితులు పాల్గొన్నారు.

న్యాయవాది మృతికి సంతాపం

తిరుపతి లీగల్: తిరుపతిలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న జనార్దన్ మృతికి న్యాయమూర్తులు, న్యాయవాదులు సంతాపం తెలిపారు. సోమవారం స్థానిక మూడవ అదనపు జిల్లా జడ్జి కోర్టు హాల్లో న్యాయవాదుల సంఘం సంతాప సభ నిర్వహించింది. తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి గురునాథ్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గోపిచంద్, న్యాయవాదులు వెంకటేష్ తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో తిరుపతి ఐదవ అదనపు జిల్లా జడ్జి అన్వర్‌బాషా, ఐదవ అదనపు జిల్లా జడ్జి రామచంద్రుడుతోపాటు సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలు, న్యాయవాదుల సంఘం నాయకులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ : తిరుపతి న్యాయవాది ప్రస్తుతం కడపలోనున్న న్యాయవాది శివసుధాకర్‌పై కొంత మంది దాడి చేయడాన్ని నిరసిస్తూ న్యాయవాదులు మంగళవారం విధులకు హాజరు కాకూడదని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గోపిచంద్ తెలిపారు. సోమవారం స్థానిక న్యాయవాదుల అసోసియేషన్ హాల్లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో న్యాయవాది శివసుధాకర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ పలువురు న్యాయవాదులు ప్రసంగించారు. ఉపాధ్యక్షుడు భవాని శంకర్, ప్రధాన కార్యదర్శి మార్టిన్ పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో మజ్జిగ పంపిణీ

తిరుపతి(అలిపిరి): తిరుపతి రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు, కార్మికుల సౌకర్యార్థం రైల్వే భద్రతా దళం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో సోమవారం రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్‌నాథ్ లింగుట్ల సహకారంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. రైల్వే భద్రతా దళం సీఐ మధుసూదన్, ఆఫ్‌వే ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పైడి అంకయ్య, డాక్టర్ కమతం రెడ్డి ప్రసాద్, డాక్టర్ ప్రభాకరరావు, జనమాల గురవయ్య, డాక్టర్ థామస్, రత్న నాయక్, ఎస్ఐ రాంబాబు, చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్, రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

క్లుప్తంగా

అభివృద్ధి చేశాం.. అన్నయ్యను ఆశీర్వదించండి



ప్రజలకు అభివాదం చేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరి(తిరుచానూరు): చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి పల్లెను ప్రగతి పథంలో నడిపించాం.. చేసిన అభివృద్ధి పనులను గుర్తించి మోహిత్ అన్నయ్యను ఆశీర్వదించండి.. మళ్లీ గెలిచాక మరింత అభివృద్ధిని కొనసాగిస్తామంటూ ఆయన సోదరుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అభ్యర్థించారు. సోమవారం తిరుచానూరు పంచాయతీలో సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆయనకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో యువత, గ్రామస్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా గెలవగానే అందరికీ అందుబాటులో ఉండి ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా దగ్గరుండి పరిష్కారం చేస్తామన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికులై పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గడపలో మహిళలు హారతులు పట్టి ఆహ్వానం పలకడం విశేషం. ఎంపీటీసీ నరేష్‌రెడ్డి, శ్రీపరాశరేశ్వర ఆలయ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా జగనన్న సంక్షేమ వెలుగులు



ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలంటూ అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి మంజుల

చంద్రగిరి: ప్రతి ఇంటా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో లబ్ధి, చెవిరెడ్డి చేసిన మేలు ఎప్పటికీ మరచిపోలేం.... జగనన్నే ఎప్పటికీ మా సీఎం ..... చెవిరెడ్డి మోహిత్‌రెడ్డే మా ఎమ్మెల్యే అంటూ దోర్నకంబాల పంచాయతీ ప్రజలు చెవిరెడ్డి మంజులకు హామీ ఇచ్చారు. మండల పరిధిలోని దోర్నకంబాల పంచాయతీలో సర్పంచ్ గౌతమితో కలసి సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంట మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులిచ్చారు. స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. అనంతరం చెవిరెడ్డి మంజుల సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల కరపత్రాలను అందిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. సీఎం జగన్ వల్ల తమ కుటుంబాలకు ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందామని మరోసారి ఆయన్ను సీఎంగా గెలిపించుకుంటామని గ్రామస్తులు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గత 14 సంవత్సరాలుగా ప్రతి ఇంటిని వ్యక్తిగతంగా ఆదుకుంటున్నారని, ఆయన కుమారుడిని ఆదరించడం మా బాధ్యత అని గ్రామస్తులు తెలియజేశారు. గ్రామస్తుల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతగా ఉంటామని చెవిరెడ్డి మంజులకు గ్రామస్తులకు, మహిళలకు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గడపలోనూ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ప్రజలు జేజేలు పలకడం ఆనందంగా ఉందన్నారు. మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్ల చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అత్యంత మెజారిటీతో గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఖాతాల్లోకి పింఛను నగదు

భాకరాపేట: పింఛను లబ్ధిదారుల ఖాతాల్లోకి మే 1న జమ చేస్తామని చిన్నగొట్టిగల్లు ఎంపీడీఓ దేవేంద్రబాబు పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధార్ లింకైన పింఛనుదారుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేస్తామన్నారు. మిగిలిన వారికి 1 నుండి 5వ తేదీ వరకు ఇంటింటికి వెళ్లి సచివాలయ సిబ్బంది పంపిణీ చేస్తారన్నారు. ఈ సమావేశంలో ఈఓపీఆర్డీ సోమశేఖర్‌రెడ్డి, కార్యదర్శులు మదనమోహనరాజు, మోహన్‌రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

- సంక్షేమ ప్రదాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- పేరూరులో భారీ బైక్ ర్యాలీ

తిరుపతి రూరల్: రూ.900 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం.. ప్రతి ప్రాంతంలో కొత్తగా మౌలిక సదుపాయాలు సమకూరాయని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని పేరూరు, వెంకటపతి నగర్ పంచాయతీలలో మన ఊరికి-మన మోహిత్ కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. యువత బైక్ ర్యాలీతో ఆకట్టుకున్నారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పట్టుదలతో చంద్రగిరి అభివృద్ధికి అడ్డాగా మారిందని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. శ్రీకృష్ణదేవరాయల కాలం తరువాత కళావిహీనంగా మారిన చంద్రగిరిని ఆయన ఆదర్శంగా తీర్చిదిద్దారని తెలిపారు. పేరూరు పంచాయతీలో రూ.25.03 కోట్లతో 146 అభివృద్ధి పనులు, వెంకటపతి నగర్‌లో రూ.8.94 కోట్లతో 69 అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రతినిధిగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ దామినేటి కేశవులు పాల్గొన్నారు.

ప్రచారంలో చిన్న పిల్లాడితో మోహిత్‌రెడ్డి ముచ్చట్లు



ప్రచారంలో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



సంక్షేమం కావాలంటే జగనన్న రావాలి

- సీఎం, ఎమ్మెల్యే సహకారంలో నియోజవర్గంలో అభివృద్ధి పనులు
- బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- అభివృద్ధి చేశాం, ఆదరించండని విజ్ఞప్తి
- మీ గెలుపే మా లక్ష్యం అంటున్న ప్రజలు

పాకాల: రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరగాలన్నా.. పేద ప్రజలకు ఎలాంటి పక్షపాతం లేకుండా సంక్షేమం అందాలన్నా మళ్లీ జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రావాలని తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దామలచెరువు పంచాయతీలో మన ఊరికి.. మన మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు గజమాలలు వేసి, శాలువాలు కప్పి, భారీగా బాణాసంచా పేల్చుతూ, మంగళ హారతులతో మోహిత్‌రెడ్డికి స్వాగతం పలికారు. బందార్లపల్లి గ్రామంలోని వినాయకస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానికులను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం బందార్లపల్లి నుంచి దామలచెరువు హైస్కూల్ గేటు వరకు సుమారు 500 బైకులతో స్కూటర్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువత రెట్టించిన ఉత్సాహంలో కాబోయే ఎమ్మెల్యే మన మోహిత్‌రెడ్డి అనే నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికం...అభివృద్ధి మా లక్ష్యం

దామలచెరువులో ఏర్పాటు చేసిన సమావేశంలో మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా, అభివృద్ధే లక్ష్యంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ఎక్కడా జరగని విధంగా మండలాన్ని అభివృద్ధి చేశామని, ప్రతీ పంచాయతీలో, ప్రతీ గ్రామంలో జరిగిన అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపిస్తోందని వివరించారు. దామలచెరువు పంచాయతీలో సుమారు రూ.17.68 కోట్ల నిధులతో 173 అభివృద్ధి పనులు చేపట్టినట్లు ప్రజలకు గుర్తు చేశారు. పిలిస్తే పలికేంత దూరంలో మా కుటుంబ ఉందని, ప్రజలకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటామని ఈ విషయాన్ని ప్రజలు ప్రత్యేకంగా గుర్తుంచుకోవాలన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి వెళ్లే నాయకులు కావాలా లేక అనునిత్యం మనతో సన్నిహితంగా ఉండి ప్రజలతో మమేకమయ్యే చెవిరెడ్డి కుటుంబం కావాలా అని ప్రజలు ఆలోచించాలని కోరారు. ఓట్లు కోసం వచ్చే నాయకులు ప్రజలు కష్టాల్లో ఉన్న సమయంలో ఎక్కడ దాక్కున్నారని ఎద్దేవా చేశారు. ఓట్ల కోసం తప్పుడు వాగ్దానాలు చేసి అనేక సార్లు ప్రజలను మోసం చేసిన ఘనత టీడీపీకి ఉందని, ఇంకోసారి ఇలాంటి తప్పులు చేయకుండా ప్రజలు జాగ్రత్త పడాలన్నారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కరోనా వంటి ప్రకృతి విపత్కర పరిస్థితుల్లో మన ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రజలకు కావాల్సిన అన్ని సదుపాయాలు అందించారని గుర్తు చేశారు. ప్రజల ఆరోగ్యం బాగుండాలని మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య పరీక్షలు చేయించి, వైద్య సేవలు అందించిన మహనీయుడు మన ఎమ్మెల్యే అని కొనియాడారు. ప్రజలకు సేవ చేసుకునేందుకు, నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో, ప్రజా సేవే పరమావధిగా, తండ్రి బాటలో నడిచే తనయుడిగా వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని పేర్కొన్నారు. పెద్దలందరూ ఆశీర్వదించి 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మోహిత్‌రెడ్డి ప్రజలను వేడుకున్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోహిత్‌రెడ్డిని మహిళలు, పెద్దలు ఆప్యాయంగా పలకరించారు. మీరు చేసిన మేలు, అభివృద్ధిని మరచిపోలేదని, మీ గెలుపునకు మేమంతా మద్దతుగా నిలబడి అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉత్సాహంగా యువత బైక్ ర్యాలీ





మోహిత్‌రెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తున్న వృద్ధురాలు, మంగళ హారతులు పడుతున్న మహిళలు

దూదేకులకు న్యాయం చేసింది జగనన్నే..

పాకాల: నూర్‌బాషా, దూదేకుల కులానికి న్యాయం చేసింది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎస్ బాజీ అన్నారు. సోమవారం మండలంలోని దామలచెరువులో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి దూదేకుల కులాన్ని కులం పేరుతో ఎవరైనా విమర్శిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా జీవోని తీసుకోచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయిలో 158 నియోజకవర్గాల్లో దూదేకుల కులానికి తెలియజేసే విధంగా రాష్ట్రమంతా పర్యటిస్తున్నట్లు వివరించారు. మోహిత్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుస్తారని తెలిపారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మహ్మద్, దావూద్, యూత్ కన్వీనర్ ఇలియాజ్, పశ్చిమగోదావరి జిల్లా సోషియల్ మీడియా ఇన్‌చార్జ్ నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



మోహిత్‌రెడ్డితోపాటు ప్రచారంలో ఎస్ఎస్ బాజీ

మోహిత్ గెలుపు... అభివృద్ధికి మలుపు



ఎర్రావారిపాళెంలో ప్రచారం నిర్వహిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

భాకరాపేట: చంద్రగిరి నియోజకవర్గంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి పరుగులు తీస్తుందని చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాతృమూర్తి చెవిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. సోమవారం ఎర్రావారిపాళెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తన బిడ్డ మోహిత్‌కు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎర్రావారిపాళెం మండలంలో తన భర్త చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తన బిడ్డ మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులను, జగనన్న పాలనలో అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటా సంక్షేమ ఫలాలు అందాలన్నా ... తమ గ్రామాల్లో అభివృద్ధి కొనసాగాలన్నా ఎమ్మెల్యేగా తమ బిడ్డ మోహిత్‌రెడ్డి, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకుంటేనే పేదల జీవితాల్లో వెలుగులు నింపిన పథకాలు తిరిగి కొనసాగుతాయన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. సీడీఆర్‌ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఊటూకూరి రెడ్డెమ్మ, జడ్పీటీసీ కరుణాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చెంగల్‌రెడ్డి, పార్టీ నాయకులు పెద్దరెడ్డప్పరెడ్డి, సన్నీ, కృష్ణమూర్తి, రెడ్డెప్పరెడ్డి, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చంద్రగిరి గడ్డ... అభివృద్ధికి అడ్డా



పేరూరులో మాట్లాడుతున్న వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



ఉత్సాహంగా బైక్ ర్యాలీ



వెంకటపతినగర్‌లో భారీ బహిరంగ సభ